www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 18 | ఫిబ్రవరి | 2026 పేజీలు : 8

# గూడెంపై పట్టుబిగించిన కూనంనేని








**-క్రమేపి పట్టు కోల్పోయిన వనమా**
**-సిపిఐ శ్రేణుల్లో నూతనోత్తేజం**

**ప్రజాపక్షం/ఖమ్మం :** కొత్తగూడెం అనగానే గుర్తుకు వచ్చేది సింగరేణి. సింగరేణి సంస్థకు ప్రధాన కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రజా ఉద్యమాలకు కూడా కేంద్రంగా ఉండేది. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపన ఇక్కడే జరిగింది. ఎన్నెన్నో ప్రజా ఉద్యమాలు ఇక్కడ పురుడుపోసుకున్నాయి. అటువంటి విలక్షణమైన కొత్త గూడెం నియోజక వర్గం పై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మరో సారి పట్టునిలుపుకున్నారు. 1987లో ఎంపిపిగా గెలిచిన నాటి నుంచి ఆయన క్రమేపి తన పట్టును పెంచుకుంటూ వచ్చారు. విశాలాంధ్ర విలేకరిగా కొత్త గూడెంకు వచ్చిన కూనంనేని

మిగతా 2లో..

# కొలువుదీరిన కొత్తపాలక వర్గం





**- చైర్మన్‌గా దొడ్డ కిరణ్ మిత్ర**
**- వైస్ చైర్మన్‌గా పెండేల రాజు**
**- కాంగ్రెస్‌తో చేయి కలిపిన స్వతంత్రులు**
**- అభివృద్ధే ధ్యేయం : పాలక వర్గం**

**ప్రజాపక్షం/ఇల్లెందు :** ఇల్లెందు మున్సిపాలిటీ పాలనకు కొత్తపాలక వర్గం కొలువుదీరింది. చైర్మన్‌గా దొడ్డ కిరణ్ మిత్ర(2వ వార్డు), వైస్ చైర్మన్ పెండేల రాజు(17వ వార్డు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముందుగా 19మంది కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు ఇద్దరు స్వతంత్రులతో ఆర్ డిఓ మధు ప్రమాణ స్వీకారం చేయించారు. వాస్తవానికి ఈ ప్రమాణ స్వీకరం సోమవారమే జరగాల్సి ఉండగా దానిని మరుసటి రోజైన మంగళవారానికి వాయిదా వేశారు. ముందు రోజు ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం నాటి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎంఎల్‌ఎ కోరం కనక య్యతో కలిసి కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయా నికి చేరుకున్నారు. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనం తరం చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక జరగాల్సి ఉండటంతో కాంగ్రెస్ అధిష్టానం వారిరువురి పేర్లను షీల్డ్ కవర్లో పంపింది. ఆ కవర్‌ను ఎంఎల్‌ఎ కోరం తెలిచి పేర్లను చదివి వినిపించారు. చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్రను చైర్మన్‌గా 21వ వార్డు

మిగతా 2లో..



# గూడెంపై పట్టుబిగించిన కూనంనేని

(మొదటిపేజీ తరువాయి)

అనతి కాలంలోనే కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు పెద్ద ఎత్తున ప్రచారం చేసిన దానికి ఎదురొడ్డి కూనంనేని ఎంపిపిగా ఘన విజయం సాధించారు. జిల్లా పరిషత్‌లోనూ, బయట తన వాగ్ధాటితో జిల్లా రాజకీయాల్లో భవిష్యత్తు నేతగా 80వ దశకంలోనే గుర్తింపబడ్డారు. 2009లో నియోజక వర్గాల పునర్విభజన తర్వాత కొత్తగూడెం నుంచి పోటీ చేసి అప్పుడు మంత్రిగా ఉన్న వనమా వెంకటేశ్వరరావును ఓడించి తొలిసారి శాసనసభలో అడుగుపెట్టారు. తిరిగి 2018లో పొత్తులో భాగంగా వైరా స్థానాన్ని సిపిఐ కేటాయించడంతో ఆయన పోటీ చేయలేదు. వనమా వెంకటేశ్వరరావు గెలుపులో కీలక భూమిక పోషించారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో సిపిఐ నుంచి బరిలోకి దిగి ఘన విజయం సాధించారు. ఆ విజయ పరంపరను కొనసాగిస్తూ కార్పోరేషన్ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగి గొప్ప విజయాన్ని సిపిఐకి అందించారు. ఇలా కొత్తగూడెంపై కూనంనేని తన పట్టును నిలుపుకుని కమ్యూనిస్టు పార్టీకి చారిత్రిక విజయాన్ని అందించగా మరో పక్క కొత్తగూడెం అంటే గుర్తుకు వచ్చే వనమా వెంకటేశ్వరరావు రాజకీయ జీవితాన్ని ఓ ఘటన మార్చివేసింది. వనమా శాసనసభ్యునిగా ఉన్న, మంత్రిగా ఉన్న ఆయన కుమారుడు రాఘవ అధికార దుర్వినియోగానికి పాల్పడేవాడు. భూ ఆక్రమణలు, రకరకాల అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులు పెట్టేవాడు. ఈ క్రమంలోనే మండిగ రామకృష్ణ కుటుంబాన్ని వేధించడంతో రామకృష్ణతో పాటు భార్య, కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన అప్పుడు రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించింది. అప్పటి నుంచి వనమా వెంకటేశ్వరరావు పొలిటికల్ గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. ప్రజలతో సన్నిహిత సంబంధాలు నడిపే వనమా వెంకటేశ్వరరావు కొడుకుదెబ్బకు ప్రజలకు దూరమయ్యాడు. 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ తరుపున పోటీ చేసి మూడవ స్థానానికి పరిమితమయ్యాడు. కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల్లో తనదైన పద్ధతుల్లో చక్రం తిప్పి తాను ఏవైపు ఉంటే ఆ వైపున తన మనుషులను గెలిపించుకుని పాలక వర్గాన్ని ఏర్పాటు చేసేవాడు. 2014 మినహా మిగిలిన సమయాల్లో ఇప్పటి వరకు వనమా ఉన్న రాజకీయ పార్టీనే మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. కానీ 2026లో జరిగిన కార్పోరేషన్ ఎన్నికల్లో వనమా వెంకటేశ్వరరావు ప్రాతినిథ్యం వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మూడవ స్థానానికి పరిమితమైంది. 60 డివిజన్లు ఉన్న కార్పోరేషన్‌లో రెండు అంకెల స్థాయికి కూడా చేరుకోలేకపోయింది. కేవలం ఎనిమిది స్థానాలకు పరిమితమైంది. వయోభారంతో బాధపడుతున్న వనమాకు ఇక కొత్తగూడెం రాజకీయాల నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి అనివార్యమైంది. సహజంగా రాజకీయాల్లో వారసులు వస్తుంటారు. కానీ ఇప్పుడు వనమా వారసుడు పేరు చెబితే కొత్తగూడెం ప్రజలు అడ్డంగా తల ఊపే పరిస్థితి. ఈ నేపథ్యంలో కొత్తగూడెం నియోజక వర్గంపై కూనంనేని పట్టు మరింత పెరగనుంది. వనమాతో పాటు నియోజక వర్గ ప్రజలతో సన్నిహిత సంబంధాలు, సమస్యల పరిష్కారంలో కూనంనేని చూపే చొరవ, నియోజక వర్గం పట్ల అవగాహన సత్సంబంధాలు కూనంనేనిని కొత్తగూడెం నియోజక వర్గంలో ఎదురులేని నాయకునిగా నిలిపాయి.

# కొలువుదీరిన కొత్తపాలక వర్గం

(మొదటిపేజీ తరువాయి)





కౌన్సిలర్ నీలపు రమేష్ ప్రతిపాదించగా, 7వ వార్డు కౌన్సిలర్ గోగాని రాజు బలపరిచారు. వైస్ చైర్మన్‌ను పెండేల రాజును 3వ వార్డు కౌన్సిలర్ అజ్మీరా వంశీ ప్రతిపాదించగా, 24వ వార్డు కౌన్సిలర్ శనిగారపు శృతి బలపరిచడంతో ఎంపిక ఏక గ్రీవమైంది. మొత్తం 24 వార్డులకు గానూ కాంగ్రెస్ కు చెందిన 19 మంది కౌన్సిలర్లుగా గెలుపొందగా, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. మరో ముగ్గురు బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచారు. ఇదిలా ఉండగా ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కాంగ్రెస్‌తో చేతులు కలపడంతో కాంగ్రెస్ బలం 21కి చేరింది.

**అభివృద్ధే ధ్యేయం...**

ఇల్లెందు మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని నూతన పాలక వర్గం ప్రమాణ చేసింది. రాగద్వేషాలకు తావులేకుండా ఆత్మసాక్షిగా పనిచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండేల రాజు మాట్లాడుతూ అందర్నీ కలుపుకు పోతూ ప్రభుత్వం నుండి నిధులను రాబట్టి ప్రతీ వార్డు అభివృద్ధికి పాటుపడతామని, ప్రజల నుండి సూచనలు, సలహాలు తీసుకుంటామని, అభివృద్ధికి మారుపేరుగా ఇల్లెందు మున్సిపాలిటీని ఎంఎల్ఏ కోరం కనకయ్య సహకారంతో తీర్చిదిద్దుతామని తెలిపారు.

# ఆదాయం రూ 8,44,428

## డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ నారాయణ



ప్రజాపక్షం/సత్తుపల్లి: మహాశివరాత్రి సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి నీలాద్రికి 26 బస్సులు నడపగా 8,44,428ల ఆదాయం వచ్చినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ నారాయణ మంగళవారం తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా 15వ తేదీ ఉదయం నాలుగు గంటల నుండి 16వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం నడిపినట్లు ఆయన వివరించారు. తద్వారా ఈపికే 92.66. ఆక్యూఫెన్సీ రేషియో 142 వచ్చినట్లు తెలిపారు. 9113 కిలోమీటర్లు ఆపరేట్ చేసినట్లు ఆయన వివరించారు. గత సంవత్సరం తో పోలిస్తే 26,000 అదనంగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. మొత్తం ప్రయాణికులు 23,422 మంది ప్రయాణించగా వారిలో 14127 మంది మహాలక్ష్మి స్కీం ద్వారా ప్రయాణించిన మహిళలు ఉన్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 500 మంది ప్రయాణికులు అదనంగా తమ బస్సులలో ప్రయాణించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఆర్టీసీ బస్సులను ఆదరించిన ప్రయాణికులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి పాల్గొన్నారు.

# 24న చలో సెక్రటేరియట్

## -పోస్టర్‌ను విడుదల చేసిన ఆర్టిసి జేఏసి



ప్రజాపక్షం/ఖమ్మం : ఆర్టిసి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆర్టిసి జేఏసి ఆధ్వర్యంలో ఈనెల 24న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జేఏసి నేతలు తెలిపారు. మంగళవారం చలో సెక్రటేరియట్ పోస్టర్‌ను ఖమ్మంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసి నేతలు మాట్లాడుతూ ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టిసి యూనియన్లను పునరుద్ధరించాలని 2017 పే స్కేల్ ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2021 పేస్కేల్‌ను అమలు చేయడంతో పాటు ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టిసికి అప్పగించాలి, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై వేధింపులు నిలుపుదల చేయడంతో పాటు పని గంటల కాలాన్ని తగ్గించాలని ఆర్టిసిలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విలీనంత తొందరగా ఆర్టిసిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్టిసి కార్మికుల డిమాండ్ల పట్ల స్పందించక పోవడంతో చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ పిల్లి రమేష్, కో కన్వీనర్ ఎల్ఆర్‌కె రావు, నాయకులు బుచ్చిబాబు, పెద్దపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సన్‌రైజ్ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం పంపిణీ



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం పంపిణీ చేశారు. మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం ఉన్నత పాఠశాలకు రూ. 50వేలు విలువ చేసే సౌండ్ సిస్టంను సాధినేని అరుణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ ఎంపిడివో ఏనుగు సురేష్‌బాబు మాట్లాడుతూ సన్‌రైజ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన వస్తువులను అందజేయడం అభినందనీయమన్నారు. సర్పంచ్ కాపా ఆదినారాయణ మాట్లాడుతూ సన్‌రైజ్ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఈ సంస్థ ముున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సంస్థ సభ్యులకు, దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, బోధన, బోధనేతర సిబ్బంది, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతిదాస్, సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



ప్రజాపక్షం/ఖమ్మం : మహాశివరాత్రిని పురస్కరించుకుని త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని నిర్వహించారు. ఖమ్మం పట్టణంలోని సూర్యనగర్ తదితర ప్రాంతాల్లో శివజాగరణ, మహాశివరాత్రి పండుగ విశిష్టత తదితర విషయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ అధ్యక్షులు సత్యం, సభ్యులు అరుణ, విజయ, సుజాత, మమత, ఉమేష్, హర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అబ్బవదేలా అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించి ఎందరో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రైతులకు నీటి కష్టాలు లేకుండా చేసి తెలంగాణలో సిరుల పంటలు పండుతున్నాయి అంటే కేసీఆర్ వల్లనే అని రాష్ట్ర రైతులు ప్రజలు ఇప్పటికీ వారి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు తెలంగాణ రాష్ట్ర ఆరాధ్య దైవంగా భావించే కెసిఆర్ జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో బచ్చోడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు 28 మంది రక్తదానం చేశారు. రక్తదానాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని వారి ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ జీవించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి భావితరాలకు అందించాలని వారు కోరారు. రక్తదానాన్ని అందించినవారు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, గ్రామ అధ్యక్షులు జక్కుల యాదగిరి, సీనియర్ నాయకులు అనపర్తి కొండలు, వార్డు నెంబర్ గుజ్జ రామకృష్ణ, సందు రాజు, రాజారాం గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి ధరావత్ శంకర్, మాజీ సర్పంచ్ మంచనాయక్ శ్రీకాంత్, లింగయ్య, అంగరేకుల రమణ, లింగరాజు, ఉదయ్, సుధీర్, గంధం నాగరాజు, రాజారాం వెంకట్ రెడ్డి, గూగులోత్ రవి, జూపెడ సందీప్, తదితరులు అందించారు.

# ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు



ప్రజాపక్షం/ములకలపల్లి: మండల కేంద్రంలో మెయిన్ సెంటర్‌లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచుకున్నారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేషెంట్లకు బెడ్, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ప్రసాదించాలని కోరుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అద్భుతమైన ప్రగతిని సాధించిందని, రైతుబంధు, కళ్యాణ లక్ష్మీ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్ట్ వంటి పథకాలతో ఆయన ప్రత్యేకతను గుర్తు చేస్తాయని అన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల మహిళా నాయకులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, అభిమానులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం

## -రైతులతో చర్చించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూసేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం మంజూరు చేసి భూ నిర్వాసితుల ఖాతాలకు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో మంగళవారం సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణకు సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించామన్నారు. ప్రాజెక్టు రావాలని , , అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి భూ సేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది అక్కడ భూములు సారవంతమవుతాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపుసెట్లు, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణాలకు సపరేటుగా పరిహారం అందించామన్నారు. సుబాబుల్ చెట్లకు అటవీశాఖచే అంచనాలు చేయించి పరిహారం అందించామన్నారు. రైతుల కోరిక మేరకు అటవీ శాఖాధికారులచే మరోసారి పరిశీలన చేసి సుబాబుల్ చెట్ల విషయమై తగు న్యాయం చేస్తామన్నారు. కలెక్టర్‌గా తనకున్న అధికారాలు ప్రభుత్వ నిబంధనల మేరకు గరిష్ట పరిహారం అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. భూ నిర్వాసితుల రైతులందరూ అంగీకరించి భూ సేకరణకు సహకరించాలని, పనులకు ఆటంకం కలిగించవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌డిసిఎం రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఈఈ కె. బాబూరావు, డిఈ ఎస్. కిషోర్, సింగరేణి మండల తహసీల్దార్ అనంతుల రమేష్, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెంలో ఉపాధి పథకంపై ఓపెన్ ఫోరం




**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఓపెన్ ఫోరం నిర్వహించారు. మంగళవారం రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి 16వ విడత సామాజిక తనిఖీకి సంబంధించి బహిరంగ సమావేశం (ఓపెన్ ఫోరం) ప్రీసైడింగ్ అధికారి శ్రీదేవి సమక్షంలో నిర్వహించారు. 2024 ఏప్రిల్ ఒకటి నుంచి 2025 మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకానికి సంబంధించి మండల వ్యాప్తంగా 40 గ్రామ పంచాయతీల్లో 739 పనులు చేపట్టారు. దీనికి సంబంధించి వేతనాల రూపంలో రూ. 9,62,95,501 మెటీరియల్ క్రింద 61,51,771 మొత్తం రూ.10,34,47,296 నిధులు ఖర్చు చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్‌కు సంబంధించి మండలంలో 383 పనులు చేపట్టగా వేతనాల క్రింద రూ.85,511, మెటీరియల్ కాంపోండ్ క్రింద రూ.10,30,73,008 మొత్తం రూ.10,31,58,519 నిధులు ఖర్చు చేశారు. వీటికి సంబంధించి మండలంలోని 40 గ్రామాల్లో ఫిబ్రవరి ఒకటి నుంచి 16 వరకు తనిఖీలు నిర్వహించి గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామాల్లో చేసిన పనులపై చర్చించారు. గ్రామాల్లో చేపట్టిన తనిఖీకి సంబంధించి మండల పరిషత్‌లో నిర్వహించిన ఓపెన్ ఫోరంలో గ్రామాల వారీగా సమీక్షించారు. ఓపెన్ ఫోరం రేపు కూడా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అశోక్‌కుమార్, క్వాలిటీ కంట్రోల్ అధికారి వీరయ్య, అంబుడ్స్‌మెన్ రమేష్, ఎవిఎం పవన్‌కుమార్, ఎవివో శ్రీకాంత్, పిఆర్ఏఈ చిరంజీవి, సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పి సురేంద్రబాబు, ఏపివో పద్మయ్య నాయుడు, సర్పంచ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ తల్లాడ :** తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా తల్లాడ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ సెంటర్లో ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు, వెంకటలాల్ మాట్లాడుతూ కేసిఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచారని, అదేవిధంగా వ్యవసాయాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపారని, ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అందించారని, ఆడబిడ్డలకు కేసిఆర్ కిట్ అందించారని, మళ్లీ వచ్చేది కేసిఆర్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, జోనల్ చైర్మన్ బద్దం కోటారెడ్డి, కేతినేని చలపతిరావు, నాయుడు శ్రీనివాసరావు, రుద్రాక్ష బ్రహ్మం, కోడూరు వీరకృష్ణ, ఉపసర్పంచ్ ఇంజ కృషార్జున్‌రావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, కంపాటి జమలయ్య, గుండ్ల వెంకటేశ్వర్లు, నాగయ్య, ఇసనపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం





**ప్రజాపక్షం/మధిర :** మధిర మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ సామినేని సుజా త, వైస్ చైర్మన్ కోన ధనికుమార్‌ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిచారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణగుప్తా, మధిర మార్కెట్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హన్మంతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణుల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాపాలన ద్వారా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి కార్మిక కర్షకులకు ఉపయోగకరమైన సంక్షేమ పథకాలను అందించడం ద్వారానే మధిర ప్రజల అభిమాన్ని చొరగొనడం జరిగిందన్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుని రాజకీయాలతీతంగా అభివృద్ధిని మధిర ప్రజలు విశ్వసించారని, అందుకే 22 వార్డులకు గాను 21మంది కౌన్సిలర్లను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ అద్దంకి రవికుమార్, సూర్యదేవర కోటేశ్వరరావు, ఆవుల కిరణ్‌కుమార్, యువజన నాయకులు సాలిక సురేష్ పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఖమ్మం ఎఫ్‌డివో



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అటవీశాఖ ఖమ్మం డివిజన్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ కృష్ణప్రసాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎఫ్‌డివో సిహెచ్ కృష్ణప్రసాద్ కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌డివోకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అటవీ సంరక్షణకు కృషి చేయాలని సూచించారు.

# 64వేల మంది రైతులకు బోనస్ చెల్లింపు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సన్నవడ్లకు సంబంధించి 64,093 మంది రైతులకు 175.69 కోట్ల రూపాయలు బోనస్ క్రింద వారి ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తెలిపారు. 2025 26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సన్నవడ్లకు రూ. 500 బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లిస్తుందన్నారు. జిల్లాలో 2025 26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 64,093 మంది రైతులకు రూ.175.69 కోట్లు సన్నవడ్లకు బోనస్ క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# రేపు జాబ్‌మేళా నిర్వహణ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం పెటియం సేల్స్ అండ్ సర్వీస్ ఖమ్మం నందు ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 19న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం టేకులపల్లిలోని మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ) నందు గురువారం ఉదయం 10 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 20 నుంచి 40 సంవత్సరాల వయస్సు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగి ఖమ్మంలో పనిచేసేవిధంగా సేల్స్ అండ్ సర్వీసులో 100 ఉద్యోగాల భర్తీకి జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ. 15వేల నుంచి రూ.18వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్‌మేళాకు హాజరు కావాలని ఆయన తెలిపారు. వివరాల కొరకు హెచ్‌ఆర్‌ను మొబైల్ నెం. 8185863275, 9866771213 సంప్రదించాలని ఉపాధి కల్పనాధికారి తెలిపారు.

# శిక్షణలో పాల్గొన్న మహిళా సర్పంచులు



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** రాష్ట్ర స్థాయి శిక్షణకు రఘునాథపాలెం మండలంకు చెందిన ఇరువురు మహిళా సర్పంచ్‌లు హాజరయ్యారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ భవన్‌లో ఈనెల 16 నుంచి 20 వరకు రాష్ట్ర స్థాయిలో సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు చేపట్టారు. ఈ శిక్షణా తరగతుల్లో రఘునాథపాలెం మండలంకు చెందిన చింతగుర్తి సర్పంచ్ తమ్మినేని ప్రియాంక, జికె బంజర సర్పంచ్ మాలోత్ జ్యోతి లు హాజరయ్యారు. స్థానిక పాలనలో మహిళా సాధికారత అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు ప్రియాంక, జ్యోతి లు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో చేపట్టిన శిక్షణ తమకు పాలనలో ఎంతగానో దోహదపడుతుందన్నారు.

# ప్రాంగాణ నియామకాల్లో ప్రియదర్శిని విద్యార్థినుల ప్రతిభ




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గల ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 13మంది విద్యార్థినిలు ప్రాంగాణ నియామకాలలో మంగళవారం ప్రతిభ చాటారు. బహుళజాతి సంస్థైన రినెక్స్ టెక్నాలజీస్ బెంగళూరు సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ విభాగంలో రూ.6లక్ష వార్షిక వేతనంతో ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు, ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్, అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తివారీ, మన్మోహన్ అభినందించారు.

# శ్రీ చైతన్యలో ఏఐ వర్క్‌షాప్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** మండలంలోని పొన్నెకల్లు పంచాయతీలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఏఐ వర్క్‌షాప్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర సాయిగీతిక మాట్లాడుతూ...నేటి డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు పరిజ్ఞానాన్ని నేర్చుకొని, తమ కెరీర్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలన్నారు. విద్యార్థులకు ఏఐ యొక్క ప్రాథమిక అంశాలు, మెషీన్‌లెర్నింగ్, డేటా అనలిటిక్స్‌పై ఐబిఎమ్‌హెడ్ శ్రీరాఘవేందర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మి నారాయణ, డీన్ డాక్టర్ వి. సుదర్శన్, టిపిఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ వైశాలి, డిప్లొమా ఇన్‌చార్జి కృష్ణప్రసాద్, డాక్టర్లు జ్యోతి, ప్రణతి, చార్యులు, సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు



ప్రజాపక్షం/చండ్రుగొండ: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ప్రధాన సెంటర్‌లో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కేసీఆర్ ఇలాగే ఎన్నో పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలోనే పోకలగూడెం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ధారా బాబు, తుంగారం సర్పంచ్ గుగులోత్ ప్రవీణ్, ప్రకాష్, నాయకులు నరుకుళ్ళ సత్యనారాయణ, నల్లమోతు వెంకటనారాయణ, సురా వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, గాదె లింగయ్య, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/కామేపల్లి: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేకులను కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. అదే విధంగా తాళ్ల గూడెం గ్రామంలో ఉపసర్పంచ్ శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అదే విధంగా మండల కేంద్రమైన కామేపల్లితో పాటు, మండల పరిధిలోని పలు గ్రామాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు, జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్, తీర్థాల చిదంబరావు, సామ మోహన్‌రెడ్డి, మద్దినేని అప్పారావు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





ప్రజాపక్షం/కారేపల్లి: తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను కారేపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపి పెట్టారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిచిన మహోన్నతుడుగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్, మాజీ వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ వైస్ ఛైర్మన్, సర్పంచ్ ధారావత్ మంగీలాల్, నాయకులు బానోత్ కుమార్, పిల్లి వెంకటేశ్వర్లు, డొంకన రవీందర్, మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మ ణ్, తాత వెంకటేశ్వర్లు, బానోత్ రాందాస్, సోమందుల నాగరాజు, భూక్య శంకర్, జాంకిలాల్, పెద్ద బోయిన సురేష్, వీర్య నాయక్, హచ్చు నాయక్, నాగేశ్వరరావు, తాత ఉపేందర్, శంకర్, ఖలీల్ ఉల్లాఖాన్, రాము నాయక్, మాలోతు ప్రసాద్, పేర్ని వెంకటేశ్వర్లు, ధరావత్ రాజు, చింతల కృష్ణ, చింతల సంపత్ కుమార్, భగవాన్ లాల్, పోతు రాములు, దుండి సైదులు, హారు నాయక్, మంగ్యా నాయక్, బానోత్ రాజేష్, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం




ప్రజాపక్షం/మణుగూరు: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో మండల కేంద్రం మణుగూరు ప్రజా భవన్ నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు వేసవి కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో చేతి పంపులు ఓహెచ్ఎస్ అన్నిటిని కూడా పూర్తిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటి నల్ల కలెక్షన్లు ప్రతి ఇంటికి ఉన్నాయా లేవా చూసుకొని ప్రతి ఇంటికి నల్లాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. తాగు నీటి సరఫరా విషయంలో నిధుల పరంగా ఏ అవసరాలు ఉన్నా ప్రతి మండలం నుంచి నివేదిక ద్వారా అందజేస్తే వాటికి తగిన నిధులను తప్పక మంజూరయ్యాలా ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఈ ఈ తిరుమలేష్, నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీడీవోలు ఎంపిఓలు, మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ ఏఈ అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు యూరియా యాప్ కష్టాలు..!

**-యాప్‌లో జీరో స్టాక్ చూపిస్తున్న వైనం**
**-పట్టాదార్ పాసుబుక్ మొబైల్ లింకు ఉండాలట**



ప్రజాపక్షం/కరకగూడెం: అన్న దాతలను యాప్ కష్టాలు వెంటాడుతున్నాయి. దానిపై అవగాహన లేక యూరియా అందక ఇబ్బంది పడుతున్నారు. కరకగూడెం మండలంలో వరి, మిర్చి తదితర పంటలు సాగు చేసిన రైతులు కొందరికి స్మార్ట్ ఫోన్లు లేక, మరికొందరికి పట్టాదారు పాస్బు కక్కు మొబైల్ నంబర్ లింక్ చేసుకోకపోవడంతో ఎరువు దొరకని పరిస్థితి నెలకొంది. వ్యవసాయ శాఖ అధికారులు యాప్‌లో యూరియా ఎలా బుక్ చేసుకోవాలో అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా మండల పరిధిలో రైతు పాస్‌బుక్, ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత చాలా షాపుల్లోజీరో స్టాకే దర్శనమిస్తున్నది. కొన్ని షాపుల్లో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని చూపిస్తుండడంతో రైతులు ఆ షాపును ఎంచుకుంటున్నారు. తీరా అక్కడికి వెళితే స్టాక్ లేదని, యాప్ లో లోపాల వల్ల తప్పుడుగా చూపిస్తుం దాని బ్యాంకు సిబ్బంది చెబుతుండడంతో రైతులు తీవ్ర నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఈ విషయంపై వ్యవసాయ అధికారులను సంప్రదించగా, మొన్నటి వరకు జిల్లా యూనిట్గా తీసుకోవడంతో ఇతర మండలాల వారు వచ్చి తీసుకెళ్లారని, డీలర్ల స్టాక్ ఎంత ఉందో యాప్లో అప్డేట్ చేయకపోవడంతో ఈ సమస్య తలెత్తుతుందని చేతులు దులుపుకుంటున్నారు.

### గతంలో ఇబ్బందులు లేవు..

### యువరైతు జాడి రామ్, తాటిగూడెం...



యూరియా బస్తాలు కొనేందుకు వస్తే యాప్ లో బుక్ చేసుకోమని చెబుతు న్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడు ఇలాంటి ఇబ్బందులు కలగలేదు. ఇప్పుడు యూరియా బస్తాల కోసం ఇలాంటివి పెడితే మాలాంటి చదువు కోని వారు ఎలా బుక్ చేసుకుంటారు?

### యాప్‌లో బస్తాలు లేవంటున్నారు..

### రైతు మాదాస్ నారాయణ, చిరుమళ్ల...



నాకు 3 ఎకరాల భూమి ఉండగా, ఎకరాకు 3 బస్తాలను రెండు విడతల్లో ఇస్తామని చెప్పారు. నాతో పాటు మరో ఇద్దరు కలిసి మొదటి విడతగా కొన్ని బస్తాలను బుక్ చేశాం. కరక గూడెం సొసైటీలో బస్తాలు లేకపోవడంతో అనంతరంలో ని ఫెర్టిలైజర్ షాపులో ఒక్క యూరియా బస్తా కి 500 రూపాయలు తీసుకుంటున్నారు. ఆన్లైన్లో కనిపించడంతో బుక్ చేశాం. తీరా అక్క డికి వెళితే బస్తాలే ఉన్నాయని షాపు యజమాని చెప్పాడు. యాప్ లో తప్పు వల్ల ఇలా స్టాక్ కనిపి స్తుందని చెప్పాడు. ఈ విషయంలో వ్యవసాయ అధికా రులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

# గ్రామ పంచాయతీలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ




ప్రజాపక్షం/అశ్వాపురం: మొండికుంట గ్రామ పంచాయితీలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ మర్రి సంధ్య అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఆమె అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రామ పంచాయితీలో ఉన్న నిధులు చేసిన పనుల గురించి వివరించారు. గ్రామ పంచాయితీ పరిధిలో పని చేస్తున్న వివిధ శాఖల గ్రామ స్థాయి అధికారులు వారి శాఖల ద్వారా గ్రామ ప్రజలకు అందిస్తున్న సేవలు శాఖపరంగా వారికి ఉన్న సమస్యలను తెలియజేశారు. గ్రామ సభలోల పాల్గొన్న గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న డ్రైనేజ్, వీధి దీపాలు, కొత్తగా ఇల్లు నిర్మించుకున్న గృహాలను గ్రామ పంచాయితీలో నమోదు చేయుట, బీజీ కొత్తూరులో రహదారి వెంబడి ఉన్న ఇళ్లలోకి ధుము ధూళి రాకుండా నీరు కొట్టించాలని తెలిపారు. ఈ గ్రామ సభను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఈ గ్రామ సభలో అధికారులు, గ్రామస్తులు తెలియజేసిన సమస్యలపై పరిష్కారం చూపడం కోసం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని, ప్రభుత్వం నుండి నిధులు రాగానే అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గ్రామ పంచాయితీకి సహకరిస్తున్న అన్ని శాఖల అధికారులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో ఉపాధి హామీ ఏపీవో సీతారామయ్య, పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ చల్లమల్ల శివకుమార్, వార్డు సభ్యులు తోట చైతన్య, రామిడి శంబారెడ్డి, మూతి రమణి, రామగిరి చంద్రకళ, కొల్లు మంగమ్మ, ఆకిటి సిద్ధార్థరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువ తీశారు..పనులు మరిచారు..!

**-విద్యార్థులకు త్రాగునీరు, వంట చేయడం కోసం నీరు బంద్**
**-డ్రైనేజీ కాలువతో ఇబ్బందులకు గురవుతున్న చిన్నారులు, సిబ్బంది**
**-పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**





ప్రజాపక్షం/కూసుమంచి: మండలంలోని గైగోల్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉడుతలగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం డిసెంబర్‌లో గ్రామంలో సైడ్ డ్రెయిన్ కొరకు తీసిన కాలువ ప్రాథమిక పాఠశాల అంగన్వాడి స్కూల్ ప్రహారీని తాకుతూ డ్రైనేజీ కా లువ తవ్వారు. దాదాపు రెండు నెలలు పూర్తి అయినప్పటికీ ఈ కాలువ పనులు మాత్రం పూర్తి కాలేదు. అయినతే సైడ్ డ్రైనేజీ తొవ్వే సందర్భం లో స్కూళ్లకు గత కొన్ని సంవత్సరాల క్రితమే తీసుకున్న గ్రామ పంచాయితీ త్రాగునీటి పంపు కనెక్షన్ కట్ అయిపోయింది. తద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు త్రాగునీటికి రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని సదరు గుత్తేదారున్ని పం పు కనెక్షన్ ఇవ్వమని కోరగా తాము కేవలం కాలువ మాత్రమే పూడ్చి వెళ్తామని, పంపు కనెక్షన్‌తో తనకు సంబంధం లేదని రెండు నెలలుగా వేచి ఉన్నారు. దీనితో చేసేదేమీ లేక ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సిబ్బంది బోరింగ్ నుండి నీళ్లు తెచ్చుకుంటూ ఇంకా నీళ్లు తేవడానికి ఈ డ్రైనేజీ కాలువ వలన అనేక అవస్థలు పడుతూ మధ్యాహ్నం భోజనాన్ని పిల్లలకు అందిస్తున్నామని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

### కాలువ దాటలేని చిన్నారులు...

ఈ స్కూల్ ముందు నుండి తీసిన డ్రైనేజీ కాలువ సుమారు మూడు ఫీట్ల లోతు కాలువ నుండి అంగన్వాడి స్కూల్ చిన్నారులు, ప్రాథమిక పాఠశాల పిల్లలు ఎక్కి దిగడంలో అనేక అవస్థలు పడుతున్నారు. ఈక్రమంలో కొంత మంది పిల్లలు జారీ కాలువలో అనేక మార్లు కింద పడిన సందర్భాలు ఉన్నాయి. దీనితో పిల్లలు గాయాలకు గురవుతున్నారు. స్కూల్‌కు రావడానికి పలువురు చిన్నారులు జంకుతున్న పరిస్థితి ఉన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ కాల్వ మరమ్మతులు పూర్తి చేసి స్కూళ్లకు రావాల్సిన పంపు కనెక్షన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### కూసుమంచి ఎంపీడీవో టీ జస్వంత్ కుమార్ వివరణ....


ఉడుతలగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి స్కూల్‌లకు రావలసిన త్రాగునీటి పంపు కనెక్షన్ డ్రైనేజీ కాల్వ మరమ్మత్తులపై ప్రజాపక్షం విలేకరి వివరణ కోరగా దానికి సంబంధించిన పనులను తెలుసుకొని సంబంధిత వ్యక్తులతో మాట్లాడి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

# ప్రభుత్వ భూమిలో దర్జాగా అక్రమ నిర్మాణం..!

**కోర్టు ఆర్డర్ ఉందని నిర్మాణాన్ని చేపట్టిన ఆక్రమణదారుడు**
**-మాదిరిపురం 189 ,149 సర్వే నెంబర్లో ప్రభుత్వ భూమి ఆక్రమణ**
**-ప్రభుత్వ భూమి పదేపదే విక్రయం**



ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : తిరుమలాయపాలెం మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతుంది. వివిధ ప్రాంతాలలో ఉన్న రియల్ ఎస్టేట్ కబ్జాదారులు తిరుమలాయపాలెం మండల పరిధిలోని ప్రభుత్వ భూములు పై కన్నువేశారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని మహమ్మదపురం గ్రామపంచాయతీ మాదిరిపురం స్టేజిలో ఖమ్మం, వరంగల్ జాతీయ రహదారిపై కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమి 189.149, తో పాటు డోర్నకల్ హాజరయ్య బిషప్ పేరుతో వందల ఎకరాల భూమి కలదు. గడిచిన కొంతకాలంలో కొందరు గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు లాలూచీపడి ఆక్రమణదారుల వద్ద ప్రలోభావాలకి లోబడి కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని ఉన్న నెంబర్లకు బై నెంబర్లు వేసి పట్టాలు ఇచ్చారు. ఇటీవల గత ప్రభుత్వం ప్రస్తుతం నూతన ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిత్యం చెప్పే విషయం ప్రభుత్వ భూమి ఎవరైనా ఆక్రమిస్తే వెంటనే రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసి బోర్డులు ఏర్పాటు చేస్తామని ప్రతి సమావేశంలో చెప్తూ వస్తున్నారు. కానీ తిరుమలాయపాలెం మండలంలో రెవెన్యూ అధికారులతో పాటు పోలీసు అధికారులు ప్రవర్తన ఇద్దురంగా ఉంది. ప్రభుత్వ భూమి కబ్జా చేసే వారికి సహకరిస్తూ వారి వద్ద లాలూచీపడి మౌనంగా ఉండటం విడ్డూరంగా ఉంది. మాదిరిపురం స్టేజి లోని గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాదయాత్ర సందర్భంగా నిర్మించిన పైలాన్ వద్ద ఆక్రమణదారుడు అక్రమంగా ఫన్సింగ్



వేయించి అధికారులకు మేము అన్ని విధాలుగా సహకరించామని మీరు ఎవరితోనైనా చెప్పుకోమని ప్రభుత్వ భూమిని మేము పట్టా చేయించుకున్నామని వాదన వేసుకుంటూ విలేకరులను బెదిరిస్తూ ప్రవర్తించారు. ఇదే భూమిని గతంలో పాముల శ్రీనివాస్ అనే వ్యక్తి రాయగిరి జగన్నాథం వద్ద సుమారు సుమారు 16 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇదే ఇంటి స్థలాన్ని పాముల శ్రీనివాస్ కు అమ్మిన వ్యక్తి పలుమార్లు ఇతర వ్యక్తులకు అమ్మడం ద్వారా పాముల శ్రీనివాస్ ఖమ్మం జిల్లా కోర్టును ఆశ్రయించారు. అసలు మొదట కోర్టుని ఆశ్రయించింది పాముల శ్రీనివాసరావు ఎవరికి ఇలాంటి ఆ ప్లాట్ పై అధికారం లేదు కేవలం పాముల శ్రీనివాసరావు దానికి యజమాని అని ఆయన వాదోపవాదాలు కోర్టులో గతంలో పలుమార్లు ఆయన పై ఉన్న ప్లాట్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పత్రాలను సమర్పించారు. ఈ విషయం జిల్లా కోర్టు 2019 పాముల శీనుకి అనుకూలంగా ఫైనల్ జడ్జిమెంట్ ఇచ్చింది మూడో వ్యక్తి వచ్చి ఆ ప్లాట్ పై అక్రమ నిర్మాణం చేపటం చట్ట విరుద్ధ నేరం చట్ట అక్రమంగా ఫన్సింగ్ చేపట్టిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ పోలీస్ అధికారులను ఆయన కోరారు. ఆక్రమణదారుడు స్థానిక పోలీస్ అధికారి ఎస్సై జగదీష్ కు హైకోర్టు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పడం అవాస్తమని ఎస్ఐ జగదీష్ తెలిపారు.

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు




ప్రజాపక్షం/బూర్గంపాడు: సారపాక గ్రామ పంచాయితీలో సారపాక బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను, టౌన్ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మీ చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసి, నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూర్గంపాడు మండల మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిఆర్‌టియూ సంఘం జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డిలు హాజరై, కేక్ కట్ చేసి కేసీఆర్ పుట్టి రోజును ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ప్రసాదించాలని కోరుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అద్భుతమైన ప్రగతిని సాధించిందని, రైతు బంధు, కళ్యాణ లక్ష్మి , మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్ట్ వంటి పథకాలతో ఆయన ప్రత్యేకతను గుర్తు చేస్తాయని అన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాళ్లగొమ్మూరు సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, మండల నాయకులు, మండల మహిళా నాయకులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, అభిమానులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



ప్రజాపక్షం/కూసుమంచి: మండల పరిధిలోని కేశవపురం, గోపాలరావుపేట గ్రామాలలో మొక్కజొన్న పంటను మొక్కజొన్న పరిశోధన కేంద్రం హైదరాబాద్ నుండి వచ్చిన శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈసందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న సాగులో తీసుకోవలసిన మెళకువలు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం మొదలైన అంశాల గురించి చర్చించారు. పత్తి తర్వాత మొక్కజొన్న సాగు లాభదాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ మల్లయ్య, శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రావణి, డాక్టర్ అనూష, మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్, రైతులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలతో ఇబ్బందులు

**అధికారులకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు**



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామస్తులు, రైతులు ఇసుక లారీలతో ఇబ్బందులు పడుతున్నామంటూ మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, తహశీల్దార్ సురేష్ కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నిత్యం కొన్ని వందల లారీలు తమ గ్రామం పక్కనుంచి పోవడంతో పెద్ద ఎత్తున దుమ్ము ఇళ్లపై ఎగసిపడుతూ ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇసుక లారీలు పూర్తిగా తమ పంట పొలాలకు సంబంధించిన రహదారిని వాడుకుంటూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని కమలాపురం గ్రామస్తులు, రైతులు అధికారులకు తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా తమ పంట పొలాల రహదారిని పూర్తిగా ఇసుక కాంట్రాక్టర్లు తమ ఇసుక లారీలతో రోడ్డు మొత్తాన్ని మూసివేస్తూ కనీసం రైతు పంట పొలం వద్దకు వెళ్లాలంటే భయపడే విధంగా రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం లారీలతో రహదారి పూర్తిగా నిండిపోతూ భారీ గుంతలు ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పంట పొలాలకు సంబంధించిన రహదారిని పూర్తిగా లారీలు నిలుపుదల చేస్తూ లారీ డ్రైవర్లు క్లీనర్లు మద్యం సేవిస్తూ ఆ మద్యం సీసాలను పంట పొలాలపై పగలగొడుతూ రైతులను ఇబ్బంది చేస్తున్నారని పంట పొలాలకు వెళ్లిన వారికి గాజు పెంకులు కూచుకునే విధంగా ప్రమాదకరంగా ఉన్నాయని ఈ విషయాలను మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, తహశీల్దార్ సురేష్ పరిశీలించి గ్రామస్తులకు గ్రామ రైతులకు తగు న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి రామమూర్తి, నర్రా దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు, ప్రసాద్, రఘు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/అశ్వాపురం: మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో ఉన్నటువంటి మానవీయ వృద్ధాశ్రమం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు తెలంగాణ అభివృద్ధి ప్రధాత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, పాలు, పండ్లు, బ్రెడ్ వృద్ధులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, కందుల కృష్ణార్జునరావు, సూదిరెడ్డి గోపిరెడ్డి, నక్కనబోయిన పాపారావు, నేలపట్ల సత్యనారాయణరెడ్డి, మునుకోటి ప్రమీల, సర్పంచులు మంద్రు రామకృష్ణ, ముర్రం సమ్మయ్య, లకావత్ రామారావు, ఉపసర్పంచులు బొలినేని గణేష్, గాడిద మహేష్, మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దాల రామకృష్ణ, నాయకులు గొర్రె ముచ్చు వెంకటరమణ, శివారపు డాక్టర్ బాబు, కడారి వేణు, మంగళగిరి రామకృష్ణ, మందా హుస్సేన్, మేడుదుల నవీన్, బానోత్ నగేష్, నరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/బూర్గంపాడు: తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టిన రాజకీయ దర్శనికుడు కేసీఆర్ అని బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపి రెడ్డి రమణారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలో గల అంబేద్కర్ సెంటర్‌లో గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు ఇన్ పేషెంట్‌లకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పొడియం ముత్యాలమ్మ, నాయకులు మేడగం లక్ష్మీ నారాయణరెడ్డి, పొడియం నరేంద్ర, బాలిరెడ్డి, చిన్నపారెడ్డి, వల్లెపు బొబ్బిలి, జక్కం సర్వేశ్వరరావు, బొల్లు సాంబశివరావు, కే వెంకటరమణ, సాలయ్య, పాటి అశోక్, యువజన నాయకులు భూక్యా కృష్ణ, ఖాదర్, దాసు, శివరామకృష్ణ, సతీష్, భద్రు, నాగరాజు, గోపి కృష్ణ, గుల్ మహమ్మద్, కే నాగేశ్వరరావు, అప్పారావు, తోకల శ్రీను, నరసింహారావు, దుర్గ, బర్ల సత్యనారాయణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బ్రిలియంట్ కీర్తి కిరీటంలో మరొక కల్కితురాయి



ప్రజాపక్షం/బూర్గంపాడు: జేఈఈ మెయిన్స్ ఫలితాలలో స్థానిక సారపాక బ్రిలియంట్ కాలేజ్ నుండి జాతీయ స్థాయిలో 95.98శాతంతో భద్రాచలం డివిజన్‌లో అగ్రగామిగా నిలిచిన బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థి కే జయంత్‌రెడ్డిని బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ అధ్యాపకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఎప్‌సెట్ కోచింగ్ కూడా ఇస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారరు. గత సంవత్సరం కూడా ఎందరో బ్రిలియంట్ విద్యార్థులు టాప్ టెన్ కాలేజీలో, యూనివర్సిటీలో సీట్లు సాధించారని ఆయన గర్వంగా తెలిపారు. కావున ఎప్‌సెట్ రాయిబోవు విద్యార్థులు ముందుగా తమ అప్లికేషన్ పూర్తి చేసుకుని కోచింగ్ తీసుకోవడానికి సంప్రదించవచ్చు అన్నారు. ఫోన్ నెంబర్ 9705137128, 9866283566ను సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్, డైరెక్టర్ కార్తికేయ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూళ్లలో కార్యదర్శులు వేగవంతం చేయాలి



ప్రజాపక్షం/కారేపల్లి: మండల పరిధిలోని 41 గ్రామ పంచాయితీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలను వేగవంతంగా చేపట్టాలని ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పలు పంచాయితీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అప్పాయిగూడెం గ్రామ పంచాయితీలో పంచాయితీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో ఇంటి పన్నువ వసూళ్లలో వేగవంతం పెంచి జిల్లాలోనే నూటికి నూరుశాతం వసూళ్లలో మొదటి స్థానంలో కారేపల్లి మండలం ఉండేలా కృషి చేయాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామ పంచాయితీలలో గల డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. అప్పాయిగూడెం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న గ్రామ పంచాయితీ కార్యాలయ పనులను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లతో ఫోన్‌లో సంప్రదించి తెలిపారు. క్యూరింగ్ చేయాలని, భవనిర్మాణ పనులు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఆయా పంచాయితీలకు సంబంధించిన కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్లు ఉన్నారు.

# ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు

**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**
**- 28,30,32 వార్డుల కౌన్సిలర్లకు ఘన సన్మానం**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని 30వార్డులో గల శ్రీరామసాయి బృందవన్ కాలనీలో 28,30,32వార్డుల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు, దండి శ్రీజ, మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డిని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. అలాగే దండి సురేష్ దంపతులను పూలమాలలు వేసి, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ...అధికారం లేకున్నప్పటికీ ఈ ప్రాంతాన్ని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. అలాగే మున్నుందు కూడా వార్డుల అభివృద్ధితో పాటు ప్రజల తలలో నాలుకగా సిపిఐ పార్టీ కౌన్సిలర్లు నిరంతర శ్రామికులుగా సేవలు అందిస్తారన్నారు. మున్సిపాలిటీలో ప్రజల వాయిస్‌ను వినిపించే ప్రజా గొంతుకలకు అవకాశం కల్పించడం అభినందీనయంగా కొనియాడారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ నాయకులు టీవీరెడ్డి, అయ్యగారు. గుడివాడ శ్రీను, సాయి, వెంకట్‌రెడ్డి, అంజయ్య, సారధి, నాగమణి(మేడం), రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం కేసిఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంఎల్‌సి తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్‌ఎలు చంద్రావతి, సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ కేసిఆర్ పోరాడి తెలంగాణను సాధించి పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపారని తెలిపారు. తెలంగాణ ప్రజలు కేసిఆర్ పట్ల , పార్టీ పట్ల అభిమానంతో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, నాయకులు ఆర్‌జెసి కృష్ణ, ఆంధ్రాబ్యాంక్ సొసైటీ మాజీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, కార్పొరేటర్లు, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో :**

బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో పువ్వాడ అజయ్‌కుమార్ నాయకత్వంలో యువజన విభాగం అధ్యక్షులు దేవభక్తిని కిషోర్‌బాబు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖమ్మంలోని జీవన సంధ్య వృద్దాశ్రమంలో కేసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ఎంఎల్‌సి తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్‌ఎ చంద్రావతి హాజరయ్యారు. ఆశ్రమంలోని వృద్దులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, పువ్వాడ అజయ్‌కుమార్ పిఏ చిరుమామిళ్ల రవికిరణ్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, దండా జ్యోతిరెడ్డి, మగ్బూల్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు వీరునాయక్, నాయకులు పిన్ని కోటేశ్వరరావు, మెంటెం రామారావు, మాటేటి కిరణ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో పాలకవర్గం ముందుండాలి



**-నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు**
**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సమస్యల పరిష్కారంలో మున్సిపల్ పాలక వర్గాలు ముందుండాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మున్సిపాలిటీలలో ఎన్నికైన నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మంకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అడ్డా అని మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి రుజువైందన్నారు. నూతనంగా ఏర్పడిన పాలక వర్గం మున్సిపాలిటీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు అందించాలన్నారు. ఈ విజయం అందరి సమిష్టి విజయమన్నారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు నాయకులు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంఎల్‌ఎ కొండబాల కోటేశ్వరరావు, అనుబంధ సంఘాల అధ్యక్షులు బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహీద్ హుస్సేన్, మొక్కా శేఖర్‌గౌడ్, నరాల నరేష్ నాయుడు, కోసూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎంశ్రీ అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపండి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పిఎంశ్రీ పాఠశాలల పథకాల అమలులో ఖమ్మం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా విద్యాశాఖాధికారి చైతన్యజైని తెలిపారు. కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని 28 పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌తో జిల్లా విద్యాశాఖాధికారి చైతన్యజైని సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ పిఎంశ్రీ పాఠశాలల పనివిధానం, పథకాల అమలులో ఖమ్మంజిల్లాకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని దానిని నిలుపుకుంటూ అగ్రస్థానంలో నిలపాలన్నారు. పిఎంశ్రీ పాఠశాలలకు వివిధ పథకాల క్రింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. పాఠశాలల వారీగా పిఎంశ్రీ పథకాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, మల్లికార్జున్, ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సునీత, శాంతి, జ్యోతి పాల్గొన్నారు.

# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ బోనకల్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రయత్నాలు చేసినప్పటికీ తెలంగాణ సాధనలో కేసిఆర్ భావజాలం సమయస్ఫూర్తి పోరాట పటిమ ఎంతగానో జనాలను ఆకర్షించి ఉద్యమం నడిపించిన ఖ్యాతి కేసిఆర్‌ది అని కొనియాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజల అభ్యున్నతికై పోరాడి నాడు అంధకారం అనుకున్న రాష్ట్రాన్ని 24గంటలు కరెంటు ఇచ్చి వెలుగులు నింపిన కేసిఆర్ ఒక కారణ జన్ముడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వంగల కృష్ణ, మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, రామిశెట్టి రవికుమార్, గుడిద శ్రీరామ్, జెర్రిపోతుల యేసురత్నం, తాటికొండ రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాయన్నపేటలో ఉచిత పశు వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్ మండలం రాయన్నపేటలోని పాలకేంద్రంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరావు మంగళవారం ప్రారంభించారు. రైతులు శిబిరాన్ని వినియోగించుకుని పశువులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మండల పశువైద్యాధికారి అన్వేష్ సిబ్బందితో కలిసి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 72వ జన్మదిన వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో కాసాని చంద్రమోహన్, నాగశేషపద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జుజ్జురపు వెంకన్నబాబు, నియోజకవర్గ నాయకులు సున్నం నాగమణి, వగ్గేలా పూజా, భూక్య ప్రసాద్, కౌన్సిలర్లు కొలి రవికిరణ్, భూక్య ఉదయజ్యోతి, నాయకులు రమణారావు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, నారం రాజశేఖర్, సత్యవరపు సంపూర్ణ, యుఎస్.ప్రకాస్, సంకుల స్వరూపారాణి, ఏలేటి పార్వతీ పాల్గొన్నారు.

# నర్సమ్మకు చైర్ పర్సన్ అనిత నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు కౌన్సిలర్ వెంపటి ఉమా పిన్ని సత్యాల నర్సమ్మ(65) మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న చైర్ పర్సన్ పోకబత్తిని అనిత మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలకి భర్త, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, భూక్య సురేష్‌నాయక్, నూకల రామ్మోహన్‌రెడ్డి, కొట్టం శిరీష్‌రెడ్డి, కళ్లెం శేషిరెడ్డి, వెంపటి వెంకన్న, నాగటి నరేష్, తోట చిన్న వెంకట్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రెండవరోజే ప్రజా సమస్యలపై గళం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీ 31వ వార్డు కౌన్సిలర్గా ప్రమాణ స్వీకారం చేసిన రెండవరోజే ప్రజా సమస్యలపై ఊరడి హైమావతి గళమెత్తారు. ఈ మేరకు తన డివిజన్‌లోని మంచినీటి సమస్యలపై మున్సిపాలిటీ అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. బోరింగ్‌లోకి బురదనీరు చేరి కలుషితమవుతుండగా..ఆ నీటిని బాటిల్ పట్టుకొని తీసుకువెళ్లి చూపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊరడి సుదర్శన్‌రెడ్డి, మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.

# వైరా ఎస్సై రామారావుకు పరామర్శ



**ప్రజాపక్షం/వైరా:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వైరా ఎస్సై పుప్పాల రామారావును ఖమ్మంలోని మమతా హాస్పిటల్‌లో పరామర్శించిన పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రాముడు పాల్గొన్నారు.

# అనుమతులేని ఇసుక వాహనాలు సీజ్

**ప్రజాపక్షం/కల్లూరు:** ఆంధ్రా నుండి తెలంగాణలోని కల్లూరుకు అనుమతి లేని ఇసుక వాహనాలు సీజ్ చేసినట్లు ఎస్ఐ హరిత తెలిపారు. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలంకు ఇసుక ట్రాక్టర్ అమ్మిరెడ్డి గూడెం చెందిన, అదే విధంగా మధ్య వ్యక్తి శంకర్ చిన్న కోరుకొండి గ్రామం కల్లూరు మండలం అతను తెలంగాణలోని కల్లూరు మండలంలో అమ్మితే అధిక రేటు వస్తుందని, రవాణా చేస్తున్న సమయంలో సమాచారం మేరకు ఇసుక వాహనమైన ట్రాక్టర్‌ను అదేవిధంగా మరో ట్రాక్టర్‌ను కూడా అదుపులో తీసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఆంధ్రానుంచి అనుమతులు లేని ఇసుక వాహనాలు ను రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి మరియు వాహనాలను కూడా సీజ్ చేస్తామని పేర్కొన్నారు.

# మంచినీటి చేతి పంపు ప్రారంభం

**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో మహాగనుడు ప్రార్ధనా మందిరం దగ్గర ఏర్పాటు చేసిన మంచినీటి బోరు చేతి పంపును గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్, ఉపసర్పంచ్ పళ్ళకొండలరావు చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాకబ్, ఎవరెస్ట్ పాల్ నరేష్, జాను, గ్రామ పెద్దలు ఆవుల నాగేశ్వరరావు, ఏడో వార్డు సభ్యులు కొండేటి అప్పారావు, ఏసోపోగు నాగేశ్వరరావు, బోయినపల్లి భిక్షం, నంద్యాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి శిథిలం.. అధికారులు మౌనం...



**- పాడైన రహదారిపై గళమెత్తిన యువత**
**- ములకపాడు వద్ద భారీ ఆందోళన**
**- కలెక్టర్ హామీతో ఆందోళన విరమణ**

**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం చర్ల ప్రధాన రహదారి శిథిలమైనా అధికారులు మౌన పాత్ర పోషిస్తూ పరిష్కారం చూపరేమీ అంటూ యువత రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. రహదారి దెబ్బతినడంతో ప్రమాదాలు తరుచూ చోటు చేసుకుంటున్నాయని, అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నా, గాయాలపాలవుతున్న పట్టించుకోరా అంటూ నినదించారు. ములగపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఈ ధర్నాలో అఖిలపక్ష నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సుమారు ఐదు గంటల పాటు రోడ్డు నిరసన వ్యక్తం చేయడంతో వాహనాలు నిలిచిపోయాయి. ఇసుక లారీల రాకపోకలను నియంత్రించాలని, దెబ్బతిన్న రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయాలని నిరసన కారులు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న మండల తహశిల్దార్ మామిడి అశోక్‌కుమార్, సిఐ వెంకటప్పయ్య ఘటనా స్థలానికి చేరుకుని యువతతో చర్చలు జరిపారు. అక్కడి నుండే జిల్లా కలెక్టర్‌తో తహశిల్దార్ ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. పది రోజుల్లో రహదారి మరమ్మత్తులు ప్రారంభిస్తామని, కొత్తదారి మంజూరైందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇసుక లారీలు రాత్రివేళల్లో అనుమతించే అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని తహశిల్దార్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా స్థానిక ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోన్‌లో మాట్లాడగా తాను కూడా తక్షణ చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. పదిరోజుల్లో పనులు ప్రారంభం కాకుంటే మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అఖిలపక్షం నాయకులు హెచ్చరించారు. యువత పిలుపుతో మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు స్పందించి పెద్ద ఎత్తున తరలిరావడం గమనార్హం. రహదారి పునఃనిర్మాణం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని యువత స్పష్టం చేశారు.

### ఇప్పటికైనా స్పందించండి : బొల్లోజు వేణు



ప్రధాన రహదారి ఇసుక లారీల వల్ల పెద్ద ఎత్తున ధ్వంసమైనప్పటికీ అధికారులు పట్టనట్లు వ్యవహరించడం సరికాదని, ఇసుక లారీల వల్ల ప్రజలు ప్రాణాలో కోల్పోవడంతో పాటు అనేక మంది క్షతగ్రాత్రులు అయ్యారని, కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు నష్టం కలుగుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయని, ఇప్పటికైనా వేగవంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# యాప్ బుకింగ్‌తో తొలిగిన ఇబ్బందులు



**డివిజన్ కు 13.74 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ**

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** యూరియా పంపిణీలో ప్రభుత్వం చేపట్టిన యాప్ బుకింగ్ తో రైతులకు ఇబ్బందులు తొలిగాయని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నాచేపల్లి, బోదులబండ, రాజేశ్వరపురం, మోటాపురం గ్రామాలలోని ప్రాధమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘాలు, పెర్టిలైజర్స్ దుకాణాలకు ఆకస్మికంగా తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. యూరియా స్టాక్ ను తనీఖీ చేశారు. స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడారు. యాప్ బుకింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పాలేరు డివిజన్ లో 68 వేల ఎకరాల వరి. 18 వేల ఎకరాలు మొక్కజొన్నసాగులో ఉన్నట్లు తెలిపారు. ఈ రైతాంగం కు రబీ సీజన్ లో 14,685 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 13.74 వేల మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. యూరియా పంపిణీ నిరంతరం ప్రక్రియ అన్నారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. మరో 1600 మెట్రిక్ టన్నుల యూరియా డివిజన్ వస్తే ఈ సీజన్ కు సరిపోతుందని అన్నారు. ప్రతీ సోసైటీ కి 440 బ్యాగులు అందిస్తున్నట్లు తెలిపారు. యాప్ బుకింగ్ లో ఇబ్బందులు లేకుండా ఏఈవో లు క్లస్టర్ వద్ద సిద్దంగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా దుకాణాల వద్ద వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూరియా కోసం దుకాణాల వద్ద క్యూలో నిలబడకుండా, ఇంటి వద్దనే ఉండి ఫోన్లో బుక్ చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు, సొసైటీ సీఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్**

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్లాస్టిక్ రహిత గ్రామాలు గా తీర్చిదిద్దాలని స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశే ఖర్ సూచించారు. మండలం లోని ఆరెగూడెం ఉన్నత పాఠశాల లో మంగళవారం వేస్ట్ టూ హెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ను నిర్వహించారు. పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు వ్యర్థాలతో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. ప్లాస్టిక్ డబ్బాలను అనేక డేకరేట్ వస్తువులు గాను ఆలంకరణ వస్తువులుగా డస్ట్బిన్లుగా, పెన్ స్టాండ్ లుగా తయారు చేసి ప్రదర్శించారు. గాజు సీసాలను తిరిగి అలంకరణ వస్తువులుగా ప్రదర్శించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు ఉపయోగించి ఉపయోగపడే విధంగా పరికరాలు గా తయారు చేసి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్లాస్టిక్ వస్తువులను ఎలా తిరిగి ఉపయోగించవచ్చునో విద్యార్థులు చేసి చూపించారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగంవలన కలిగే నష్టాలను ప్రజలకు



వివరించాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తయారు చేయటంతో మీ వంతు పాత్ర ను పోషించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతి రావు, ఎన్సీసీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవేశ్వరావు, వెంకన్న, నాగుల్మీరా, తారా బేగం అన్నమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/పాల్వంచ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను మంగళవారం పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. 39వ, డివిజన్ సీనియర్ నాయకులు బేతంశెట్టి విజయ్ ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సంధర్భంగా బేతంశెట్టి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ తెచ్చిన కేసిఆర్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఖ్యాతితిని ప్రపంచ వ్యాప్తం చేసిన కేసిఆర్ పాలన రావాలని ప్రజలు ఎదిరిచూస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావటానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో




పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్నా, రియాజ్, జానీ, కిరణ్, కలీం, భరత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కరకగూడెం:** మండల కేంద్రమైన కరకగూడెంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యంలో కెసిఆర్ 72 వ పుట్టినరోజు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు పార్టీ మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయ్యడం జరిగింది. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాల యందు రోగులకు పండ్లు పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్బంగా రావుల సోమయ్య మాట్లాడుతు స్వరాష్ట్ర సాధకుడు తెలంగాణా రాష్ట్ర జాతిపిత తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఇంకెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని రాబోయే కాలంలో బిఆర్ఎస్ జెండా ఎగర వెయ్యడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల నాయకులు సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు పార్టీ అనుబంధం సంఘాల నాయకులు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగి సింగారపు గోపాల్ మృతి

### సందర్శించి సంతాపం తెలిపిన సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మాజీ సింగరేణి ఉద్యోగం సింగారపు గోపాల్ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలియగానే సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, సీనియర్ నాయకులు గుర్రం భాస్కర్ తదితరులు హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణుగూరు ఓసీలు పనిచేశారని, ఏఐటీయూసీ, సిపిఐ కమిట్మెంట్ గా పనిచేసిన వ్యక్తిగా సీనియర్ నాయకులని యూనియన్ కట్టుబాట్లకు అనుగుణంగా పనిచేశారని, వారి మరణం దురదృష్టకరమని వారు ఎక్కడున్నావారి ఆత్మకుశాంతి చేకూరాలని వారు ప్రార్థించారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపల మడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొని, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు, యదలపల్లి వీరభద్రం, మూడు చిట్టిబాబు, మాజీ వైస్ ఎంపీపీ సీతాకుమారి, మహిళా నాయకురాలు ధరావత్ దేవిక, ఉప సర్పంచులు బాదావత్ నరేష్, బత్తుల అశోక్, రెడ్డి బోయిన రాము, తాళ్లూరి రామారావు, పురస్తపురవు రామకృష్ణ, పోతురాజు రామారావు, బుడిపూడి ప్రతాప్, తాళ్లూరి నవీన్, రాయపాటి వెంకటేశ్వర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండలపరిధిలో కొమ్ముగూడెం, నర్సాపురం, కాకర్ల, గుండ్లరేవు, బేతలపాడు, సూరారం గ్రామాలకు చెందిన 50 మహిళా కుటుంబాలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ హాజరయ్యి వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని, గ్రామీణ ప్రాంతాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మోడీ ఇస్తున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే వీబీ జీరాంజీ పథకం మీద కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారలను ఖండించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షుడు ధారావత్ బాలకిషన్, యువమోర్చ అధ్యక్షుడు గూగులోత్ రాంబాబు, గిరిజన మోర్చా అధ్యక్షుడు భూక్యా రవి, కార్యదర్శి గూగులోత్ బాబూలాల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్‌లో వానరుల బీభత్సం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లిలో కోతుల బీభత్సం పెరిగింది.. గద్దిస్తే దాడికి దిగుతున్నాయి.. ఇండ్లలోకి జొరబడి చేతికి దొరికిన వస్తువులు లాక్కు వెళుతున్నాయి .. దీంతో అనేక కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి.. పండ్ల మొక్కలు, కూరగాయ మొక్కలు నాశనం చేస్తున్నట్లుగా పలువురు వాపోతున్నారు.. ముఖ్యంగా రాజీవ్ నగర్ లో వానరాల బీభత్సం బాగా పెరిగింది.. గతంలో ఫిర్యాదు చేస్తే సగం పట్టించిన అధికారులు మిగతా సగం విషయంలో నాన్చుతూ వస్తున్నారు. దీంతో కోతులు సవాల్ విసిరే పరిస్థితి కనిపిస్తుందని వార్డు ప్రజలు అంటున్నారు.. అడవుల్లో ఉండాల్సిన కోతుల గుంపు ఊళ్ళల్లో తిరుగుతుందని ఆరోపిస్తున్నారు... స్పందించి కోతుల గుంపు పట్టించాలని కోరుతున్నారు.

# పోడు రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు

**- ఎఫ్‌డిఓను కలిసిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**



**ప్రజాపక్షం/పాల్వంచ :** పోడుసాగు చేసుకొంటూ జీవనం సాగిస్తున్న పోడు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. మండల పరిధి మందెరికలపాడు, సత్య నారాయణపురం ( మొండికట్ట ) సారెకల్లు, కారెగట్టు, ప్రభాత్‌నగర్ (రెడ్డిగూడెం), ఉల్వనూర్, రేగులగూడెం తదితర ప్రాంతాల పోడురైతుల సమస్యలపై తైతులతో కలిసి యానంబైల్ , చాతకొండ రేజ్ పరిధి వైల్డ్ లైఫ్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి బాబును మంగళవారం కలిశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోడు రైతులను ఇబ్బందులకు గురిచేయ చేయకుండా మానవీయ కోణంలో ఉండాలన్నారు. 2023 సంవత్సరంలో సర్వే చేసిన భూములలో ట్రెంచ్ తీయొద్దన్నారు. గత 30, 40 సంవత్సరాలుగా పోడు సాగుచేసుకొంటున్న పేద రైతుల భూములను లాక్కోవడాన్ని విరమించుకోవాలని కోరారు. అనంతరం పోడు రైతులతో మాట్లాడుతూ పాత భుముల్లోనే సాగు చేసుకోవాలన్నారు. కొత్తగా పోడు నరకే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. లేకుంటే ఇబ్బందులు పడతామని హెచ్చరించారు.2023కి ముందున్న పోడు భూముల్లో రైతులు సాగుచేసుకోవటం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి విశ్వేశ్వరరావు,జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, వైఎస్. గిరి, మండల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, చిల్లా క్రిష్ణ, చెన్నయ్య, శర్వ రాజేష్, బి. మోహన్, ఉప సత్పంచ్ కే. నాగరాజు, సారయ్య, గండికోట దేవేందర్, సంపత్, మడకం క్రిష్ణ, భీమా, రాజు, చిన్న వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా మధిర నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మధిరలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, ఆగిపోయిన సంక్షేమాన్ని పరుగులు పెట్టించటం జరుగుతుందని, తెలంగాణ సాధకుడైన కేసిఆర్ తెలంగాణ ప్రజల కోసం మరింతకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని, ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్‌గా గెలిచిన యన్నంశెట్టి అప్పారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు అరిగె శ్రీనివాసరావు, రావూరి శ్రీనివాసరావు, బిక్కి కృష్ణప్రసాద్, కర్నాటి శ్రీనివాసరావు, కంచం గోపి, బొగ్గుల వీరారెడ్డి, రాయబారపు పుల్లారావు, దీరావత్ మాధవి, పెదపూడి సుధాకర్, అంగడాల పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి చదివేలా బోధన నిర్వహించాలి

**-అదనపు కలెక్టర్ శ్రీజ**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రతి విద్యార్థి చదివేలా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బోధన ప్రక్రియలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని ఏడు మండలాల విద్యాశాఖాధికారులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో అదనపు కలెక్టర్ పి. శ్రీజ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి చైతన్యజైని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదివేలా ఉపాధ్యాయులు బాధ్యతవహిస్తూ బోధన అభ్యాసాన ప్రక్రియలు నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ ప్రగతిని సమీక్షించారు. ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీకి సంబంధించి, ఎఫ్ఎల్ఎన్ శాంపిల్ స్టడీకి సంబంధించి,



ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీకి సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్‌రెడ్డి, ఆయా మండలాల విద్యాశాఖాధికారులు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు పాల్గొన్నారు.

# శ్రీ మృత్యుంజయస్వామి హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం/ మధిర టౌన్ :** మధిర పట్టణంలో వేంచేసియున్న శ్రీ మృత్యుంజయస్వామి దేవాస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల హుండీలు మంగళవారం కార్యనిర్వహణాధికారి కె.జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో లెక్కించటం జరిగింది. శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారికి హుండీల ద్వారా సమర్పించిన ఆదాయం రూ.3,65,04 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. దేవాదాయశాఖ పరిశీలకులు ఆర్.సమత పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరుగగా దేవస్థాన సిబ్బంది, సాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్.. సారంగపాణి

**-ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు, జాతర బందోబస్తు**

**-శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీస్ సక్సెస్**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో, స్నానాల లక్ష్మీ పురం మహాశివరాత్రి జాతర సందర్భంగా శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులు సక్సెస్‌తో శభాష్ అనిపించుకున్నారు. వైరా ఏసిపిగా ఎస్.సారంగపాణి బాధ్యతలు చేపట్టిన తర్వాత వెంటనే మున్సిపాల్ ఎన్నికలు మహాశివరాత్రి రావడం జరిగింది. ఈ ఎన్నికల్లో శాంతి భద్రతల్లో ఎక్కడ ఇబ్బంది కలగకూడదని, ఏసిపి సారంగపాణి తనదైన రీతిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతంగా వైరా మున్సిపాలిటీలో 20 వార్డుల్లో ఎన్నికలు జరిగేలా చూశారు. ప్రతి వార్డులోను పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంఓత పాటు ఎక్కడా కూడా ఎలాంటి గొడవలు జరగకుండా ముందుగానే రాజకీయ నాయకులకు ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పోలీస్ సిబ్బందితో కలిసి ప్రతి వార్డులో సారంగపాణి పర్యటించారు. ప్రజలు కూడా పోలీసుల నిర్ణయానికి కట్టుబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించారు. ఎన్నికల నోటిఫికేషన్ నాటి నుండి మున్సిపాల్ చైర్మన్ పీఠం ఎన్నిక వరకు కూడా ప్రతిరోజు ప్రశాంతత వాతావరణంలోనే కొనసాగిందని చెప్పవచ్చును. అదేవిధంగా స్నానాల లక్ష్మీ పురం గ్రామంలో జరిగిన మహాశివరాత్రి జాతరలో ప్రజలకు భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండ4ఆ ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజాప్రతినిధుల భద్రతను కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రశాంత వాతావరణంలో జాతరను కొనసాగించారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం జరిగిన జాతరలో పోలీస్ నిర్ణయాలు ప్రజలకు సౌకర్యంగా ఉన్నాయి. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది ఎదురు కాలేదు. దీంతో ప్రజలు వైరా ఏసిపి సారంగపాణిని శభాష్ అని అంటున్నారు. అదేవిధంగా వైరా సిఐ వెంకటప్రసాద్, ఎస్సైలు పుప్పాల రామారావు, పవన్, సూరజ్, వెంకటకృష్ణతో పాటు పలువురు పోలీస్ సిబ్బందిని కూడా ప్రజలు అభినందిస్తున్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కూసంపూడి మహేష్, వీరపనేని రాధికా బాబి, బెల్లంకొండ రాము, మీర్జా భాష, జొన్నలగడ్డ లత, కొత్తూరు తులసి, టిఆర్ఎస్ నాయకులు వీరపనేని బాబి, కొత్తూరు ఉమామహేశ్వరరావు, మల్లూరి అంకమరాజు, వల్లభనేని పవన్, మోరంపూడి ప్రభాకర్, అద్దంకి అనిల్, పర్వతనేని వేణు, శివ, సురేష్, మిద్దె శ్రీను, తడికమళ్ళ అశోక్ తదితరులున్నారు.

# ఎర్రుపాలెంలో కేసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఎర్రుపాలెం మండల పార్టీ కార్యాలయం నందు పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణలో రానున్నది కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసిఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి శీలం కవిత, తిరుపతిరావు, షేక్.హుస్సేన్, ఎర్రమల కృష్ణారెడ్డి, కృష్ణారావు, సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన మున్సిపల్ పాలకవర్గం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో గల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లతో పాటు కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన కౌన్సిలర్లు మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మ ల వారిని ఘనంగా సన్మానించారు. ప్రజల మధ్య ఉంటూ వారికి అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని, త్రాగు నీరు పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి తుమ్మల నూతన పాలకవర్గాన్ని ఆదేశించారు. బాధ్యతతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ వంతు సుమలత వేణు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, పరస మానస, నసీమా షరీఫ్, హకీమ్ భాష, మట్టా ప్రసాద్, తోట సుజల రాణి, శరత్ చంద్ర, జగన్నాథం శీను,దేవజ్యోతి,ఉప్పునాగమణి,దూదిపాళ్ళ రాంబాబు, జొన్నలగడ్డ శ్రీను, కర్నాటి విజయకుమారి, మందపాటి ప్రభాకర్ రెడ్డి, విరివాడ అపర్ణలున్నారు.

# ఇటుక బట్టీల్లో చింతమొద్దులు నిల్వలు

**-పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు**





**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని జుజ్జులరావుపేట ఇటుక బట్టీల్లో టన్నుల కొద్ది చింత మొద్దు నిల్వలు ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు ఎవరు అటువైపు దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న ఈ ఇటుక బట్టీల్లో అనుమతి లభించని చింత చెట్లను నరికి కొందరు కల్ప వ్యాపారులు పర్యావరణానికి హాని కలిగిస్తున్నప్పటికీ మండలానికి చెందిన ఫారెస్ట్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని జనం అంటున్నారు. మూడు పువ్వులు ఆరు కాయలుగా వికసిస్తున్న అక్రమ చింత మొద్దుల వ్యాపారులపై కొరడా గుళిపించాలని ఇప్పటికైనా అనుమతి లేకుండా నరుకుతున్న చింత చెట్లపై ఆరా తీసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.